# భారతీయ జనతా పార్టీ

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ 110001

ఫిబ్రవరి 21, 2013

## దేశ రాష్ట్రపతి పార్లమెంటులో చేసిన ప్రసంగంపై బీజేపి ఎంపి, గత అధ్యక్షుడు, శ్రీ వెంకయ్య నాయుడు గారి ప్రకటన

క్రొత్త ఢిల్లీ : పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగం పూర్తిగా నిరుత్సాహకరం, ముందుచూపు కరువైనది, ఉత్తెజభరితంగా లేదు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళకు పరిష్కారం అందులో లేదు – అది అవినీతిని గురించిగానీ, నిరంతరంగా పెరుగుతున్న ధరలు, వ్యవసాయ రంగంలో సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, పెరుగుతున్న నిరుద్యోగ సమస్య లాంటివిగానీ. ఈ అంశాలను దేనినీ పరిష్కరించేందుకు కావలసిన ప్రణాళిక అందులో లేదు.

రాష్ట్రపతి ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సంక్షోభం గురించి ప్రస్తావించినప్పటికీ, 5.5% చేరనున్న ఆర్థికమాంద్యంను తగ్గించడానికి, దేశ గరిష్ఠ ఉత్పత్తులలో పెరుగుదల 5% కి తగ్గడంపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టనున్నదో తెలపలేదు. ప్రభుత్వం దిక్కు తోచని పరిస్తితిలో ఉన్నట్టున్నది, అందువలనే కాబోలు రాష్ట్రపతి ప్రసంగంలో ఉత్తేజం కనబడడం లేదు.

సెంట్రల్ హాలులో రాష్ట్రపతి ప్రసంగిస్తున్న సమయంలో జరిగిన సంఘటనలు శోచనీయం, దానికి పాలక పార్టీ బాధ్యత వహించాలి. పాలక పార్టీ యెక్క మిత్రపక్షాలు ప్లాకార్డుల ప్రదర్శనకు పాల్పడడం, నినాదాలు ఇవ్వడం,

రాష్ట్రపతి ప్రసంగంపై నిరసన తెలపడం అనేవి కనీవినీ ఎరుగని రీతిలో ఉన్నాయి. యు.పి.ఎ. లో అన్నీ సక్రమంగా జరగడంలేదు అన్న ప్రతిపక్షాల ఆరోపణను, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకు రాజకీయ కూటమినిగానీ, దేశాన్నిగానీ నడపడం చేతగాదు అన్న వాదనను, ధ్రువీకరిస్తూ ఉన్నాయి.

*****